మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ.. యువకులు సద్వినియోగం చేసుకోవాలి

**మంత్రి హరీష్‌రావు**

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**
పోటీ పరీక్షల నేపథ్యంలో సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని యువతి, యువకులకు కెసిఆర్ ఉచిత శిక్షణ శిబిరంలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉచిత శిక్షణ శిబిరాన్ని నిరుద్యోగ యువత, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిఎం కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువతి యువకుల కోసం 91 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇటీవల గ్రూప్-4 పోటీ పరీక్షకు నోటిఫికేషన్ విడుదల కావడంతో పోటీ పరీక్షకు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి, యువకులకు కెసిఆర్ ఉచిత శిక్షణ శిబిరంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 6 నుంచి 9 వరకు పోటీ పరీక్ష రాసే నిరుద్యోగ యువతి, యువకులు ఉచిత శిక్షణ పొందడానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9030433459, 8555032916 నంబర్లను సంప్రదించాలన్నారు.

## గంజాయి అక్రమం రవాణా

**-పోలీసుల తనిఖీల్లో లభ్యం**

**మెదక్ రూరల్, డిసెంబర్6 ప్రభాతవార్త:**
అక్రమంగా రవాణా అవుతున్న గంజాయి అనుమానాస్పద స్థితిలో వెళ్తున్న వ్యక్తుల వద్ద లభ్యమైనట్లు మెదక్ రూరల్ ఎస్ఐ మోహన్‌రెడ్డి తెలిపారు. వాహనాల తనిఖీల్లో భాగంగా మెదక్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో పేరూర్ బ్రిడ్జి వద్ద ముగ్గురు వ్యక్తులు ఒక బైక్‌పైన అనుమానాస్పదంగా కనిపించడంతో ఆపి విచారించగా వారి వద్ద 240 గ్రాముల ఎండు గంజాయి దొరికింది. మెదక్ తహశీల్దార్ ద్వారా ఒప్పుకోలు పంచనామా నిర్వహించడంతో ఆ ముగ్గురు వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు పేరూర గ్రామ బస్టాండ్ వద్ద ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకోగా వారి వద్ద 250 గ్రాముల ఎండు గంజాయి, రూ.5200 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, ఒక బైక్ పోలీసులు స్వాధీనం చేసుకొని వ్యక్తులు బానోత్ ఘనపతి, నిఖిల్, నరేందర్‌గౌడ్, సుధీర్, నవీన్‌లపై ఎండీపీఎస్ కేసు నమోదు చేసి జేఎఫ్‌సీఎం మెదక్ కోర్టుకు రిమాండ్‌కు తరలించడం జరిగిందని రూరల్ ఎస్ఐ మోహన్‌రెడ్డి తెలిపారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీపీ శ్వేత

### శారీరక దారుఢ్య పరీక్షలకు

## పకడ్బందీ ఏర్పాట్లు : సిపి శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
పోలీసు నియమాకాల కోసం ఈనెల 22 నుంచి వచ్చే నెల 3 వరకు సిద్దిపేట పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే శారీరక దారుఢ్య పరీక్షల కోసం పకడ్బంధీగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని సీపీ ఎన్.శ్వేత అన్నారు. మంగళవారం ఆమె టిఎస్ఎల్‌ఆర్పి పిసిలు, ఎస్ఐలు శారీరక ధారుఢ్య పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లపై పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవెంట్ నిర్వహించే పోలీసు పెరేడ్ గ్రౌండ్ 1600, 800 ట్రాక్ లాంగ్ జంప్, షాట్ పుట్ సర్టిఫికెట్ వేరిఫికేషన్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బయోమెట్రిక్, సీసీ కెమెరాల నిఘా నీడలో పూర్తి పారదర్శకంగా ఫిజికల్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కడ ఎలాంటి అక్రమాలు, విమర్శలకు తావులేకుండా శారీరక దారుఢ్య పరీక్షలు జరిగే మైదానం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి అభ్యర్థికి రిస్టుబ్యాండ్ అమర్చడం జరుగుతుందని అభ్యర్థి రిస్టు బ్యాండ్ చేతి నుంచి తీసి వేసిన డ్యామేజ్ చేసి అనర్హులుగా ప్రకటించడం జరుగుతుందన్నారు. ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన 9983 మంది అభ్యర్థుల దేహదారు ఢ్య పరీక్షలకు ఎంపికయ్యారని తెలిపారు. సమావేశంలో పోలీసు అధికారులు మహేందర్, సుభాష్ చంద్రబోస్, రామచంద్రరావు, రఘుపతిరెడ్డి, ధరణికుమార్, రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణ, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### దత్తగిరి ఆశ్రమంలో శ్రీదత్త యజ్ఞాలు ప్రారంభం

**ఝరాసంగం, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని శ్రీదత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మంగళవారం శ్రీదత్త జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఆశ్రమ పీఠాధిపతి వైర్యాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ ఆధ్వర్యంలో 21 హోమ గుండాల్లో రుద్ర సహిత శ్రీదత్త యజ్ఞం వేద మంత్రాల మధ్య వైదిక క్షతువులతో ప్రారంభం అయ్యాయి. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్యాహావాచనము, రుత్విక్ వరణము, గనపతి హవనము, మధ్యాహ్నం రుద్ర సహిత దత్త యజ్ఞం, పూర్ణా హుతి పూజలు నిర్వహించారు. యజ్ఞంలో 108 మంది దంపతులు పాల్గొని వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా హోమాల్లో పాల్గొన్నారు.

**జిల్లా ఎస్పీకి పూర్ణకుంభంతో స్వాగతం...**



జిల్లా ఎస్పీని పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

ఆశ్రమంలో మంగళవారం ప్రారంభమైన దత్తగిరి శతజయంతి ఉత్సవాలు, శ్రీ దత్త యజ్ఞం కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ యం రమణకుమార్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమానికి చేరుకున్న ఎస్పీని పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆశ్రమ పీఠాధిపతులతో కలిసి రుద్ర సహిత దత్త జయ్ఞం, పూర్ణాహుతి క్షతువులు పూజల్లో పాల్గొన్నారు. ఆశ్రమ పీఠాధిపతి అవదూతగిరి మహారాజ్ ఎస్పీకి శాలువా, పూలమాలలతో సత్కరించి ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయమాత, ఆశ్రమ ఉత్తరాధికారి డాక్టరన సిద్దేశ్వర నందగిరి మహారాజ్, ఆయా గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### 'మన ఊరు మన బడి' పై సమీక్ష సమావేశం



సమీక్ష సమావేశానికి హజరైన జిల్లా విద్యాధికారి రమేష్

**నిజాంపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా డిఈవో రమేష్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి ఎన్ఆర్‌జిఎస్ పనులు స్కూళ్లలో ఏవిధంగా జరుగుతున్నాయో ఆరాతీశారు. అదేవిధంగా స్కూళ్లల్లో పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తిచేయాలని, పాఠశాల బలోపేతానికి ప్రజాప్రతినిధులు ఏఎంసి చైర్మన్లకు, ప్రధానోపాధ్యాయులకు ఇది ఒక మంచి అవకాశం అని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సిద్ద రాములు, జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్, ఎంపీడివో వెంకటలక్ష్మి, ఎంఈవో నిలకంఠం, డిఇ నాగభూషణం, ఏఈ తిరుమలేష్ గౌడ్, పిఆర్ ఏఈ విజయ్‌కుమార్, సీఎంఓ డాక్టర్ సూర్యప్రకాష్, ఆయా గ్రామాల సర్పంచులు అనూష, నరసింహారెడ్డి, అనిల్‌కుమార్, ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ఏఎంసీ చైర్మెన్‌లు పాల్గొన్నారు.

### గీతమ్‌లో మధ్యవర్తిత్వంపై అంతర్జాతీయ సమావేశం

**పటాన్‌చెరువు, డిసెంబరు 6, ప్రభాతవార్త:** గీతం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో ఈనెల9, 10వ తారీఖులలో నూతన సహస్రాబ్దిలో మధ్యవర్తిత్వం వివాదాలను పరిష్కరించే విధానం, ముందుకెళ్లే మార్గం అనే అంశంపై రెండురోజులపాటు అంతర్జాతీయ సదస్సును వర్చువల్ విధానంలో నిర్వహించనున్నట్లుసదస్సు సమన్వయకర్త అప్పలరాజు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం, పాత్ర, ట్రాన్స్-నేషనల్ సమస్యలులాంటి పలు అంశాలపై విద్యార్థులు పరిశోధనా పత్రాలు సమర్పించవచ్చన్నారు. విద్యావేత్తలు, న్యాయవాదులు, న్యాయాధికారులు, విద్యార్థులు, పరిశో ధక స్కాలర్లు రెండురోజులు నిర్వహించే వర్చువల్ సదస్సులో పాల్గొన వచ్చన్నారు. పేర్ల నమోదుకు, ఇతర వివరాలకు డాక్టర్ సిహెచ్ లక్ష్మణరావు(9908727688), ఎన్ఏ రాజు (7989504959)లను సంప్రదించవచ్చన్నారు.

# ప్రణాళికాబద్ధంగా 'కంటి వెలుగు' నిర్వహించాలి

**మంత్రి హరీష్ రావు**



వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న మంత్రి హరీష్‌రావు, పాల్గొన్న జిల్లా కలెక్టర్ శరత్, సంబంధిత అధికారులు

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**
రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంపై జిల్లా కలెక్టర్‌లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి, ప్రణాళికాబద్ధంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు జిల్లాల కలెక్టర్లకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లు, వైద్య, పంచాయతీరాజ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో మంత్రి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెండవ విడత కంటి వెలుగు 2023 జనవరి, 18వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమర్థవంతంగా నిర్వహించుటకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలో గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా కంటి వెలుగు శిబిరాల షెడ్యూల్‌ను పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్‌లు, వైద్యశాఖ అధికారులు సమన్వయంతో సిద్ధంచేయాలని మంత్రి సూచించారు. జిల్లాలో ఉన్న జనాభాకు అవసరమైన మేర బృందాలను సన్నద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి టీమ్‌లో ఒక డాక్టర్, అప్తోమెట్రిస్ట్, అశాలు, ఏఎన్ఎంలు, డాటా ఎంట్రీ ఆపరేటర్, సిహెచ్ఓలు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి రోజు ఉదయం 9 గంటలకు శిబిరాలు ప్రారంభించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు అవసరమైన సామాగ్రిని, రీడింగ్ కళ్ళద్దాలనున జిల్లాలకు పంపుతామని, వాటిని పిహెచ్‌సిద్వారా బృందాలకు పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. జిల్లాలో ఆప్థామాలిజిస్టుల నియామకాలను త్వరగా పూర్తిచేసి, జాబితా అందజేస్తే సరోజినీ కంటి ఆసుపత్రి, ఎల్‌బీ ప్రసాద్ ల్యాబ్‌లో శిక్షణ అందజేయడం జరుగుతుందని, వైద్య బృందాలకు అవసరమైన డాటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం సైతం చేపట్టి వారికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు. రాష్ట్రంలో నూతనంగా 959 డక్టార్ల నియామకం వారంలోగా పూర్తవుతుందని, అదనంగా ఆర్‌బిఎస్‌కె వైద్యులను, ఆయూష్ వైద్యలను వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. కంటివెలుగు శిబిరాల్లో ప్రజాప్రతినిధులను ఎక్కువగా భాగస్వాములను చేయాలన్నారు. ప్రజలు కంటివెలుగు శిబిరాలు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ మాట్లాడుతూ జిల్లాలో 17,11,678 మంది జనాభాకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు మొత్తం 69 బృందాలను ఏర్పాటు చేసామని తెలిపారు.

647 గ్రామపంచాయతీలు, 199 మున్సిపల్ వార్డులు, 7 జీహెచ్ఎంసీ ఏరి యాలు ఉన్నాయని తెలిపారు. రూరల్‌లో 41, అర్బన్‌లో 16, జిహెచ్ఎంసి పరిధిలో 6, బఫర్‌గా 6 టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గాయత్రిదేవి, డాక్టర్ శశాంక్, జెడ్పీసీఈఓ ఎల్లయ్య, మున్సిపల్ కమిషనర్, పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ హరీష్

### 'కంటి వెలుగు' విజయవంతానికి

## 40 బృందాలు : కలెక్టర్ హరీష్

**మెదక్ అర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**
జిల్లాలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి 40 బృందాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ హరీష్ తెలిపారు. మంగళవారం జగిత్యాల కలెక్టరేట్ నుండి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు వైద్యశాఖ కమీషనర్ శ్వేత, హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్, హైదరాబాద్ నుండి వైద్య శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముస్తుజా రిజ్వీతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ జిల్లాలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి 40 బృందాలను ఏర్పాటు చేస్తున్నామని, ఒక్కో బృందంలో వైద్యాధికారి, ఆప్తోమెట్రిస్ట్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఉంటారని అన్నారు. జిల్లాలో 5 మంది రెగ్యులర్ ఆప్తోమెట్రిస్టులు ఉండగా ఇంకా 35 మంది ఆప్తోమెట్రిస్ట్‌లకు దరఖాస్తులు ఆహ్వానించామని, త్వరలో వారిని నియామకం చేస్తామని తెలిపారు. పీహెచ్‌సీలలోని వైద్యాధికారులు, ఆయుష్ వైద్యులు, రాష్ట్రీయ బాల స్వస్థ్ కార్యక్రమం వైద్యులు కలిపి మొత్తం 52 మంది వైద్యులున్నారని, అలాగే 270 మంది ఏఎన్ఎంలు, 560 మంది ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉన్నారని ఆయన తెలిపారు. మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా, మండలాలలో గ్రామాల వారీగా ఏ రోజు, ఎక్కడ శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు కంటి పరీక్షలు చేయాలి, బృందాలకు ఎక్కడ వసతి ఏర్పాటు చేయాలో చక్కటి సూక్ష్మ ప్రణాళిక రూపొందించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా వైద్యాధికారి చందు నాయక్, డిప్యూటీ వైద్యాధికారి విజయనిర్మల, డాక్టర్ నవీన్, ఇంచార్జి డీపీవో రాజేంద్ర ప్రసాద్, మున్సిపల్ కమీషనర్లు జానకిరామ్ సాగర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల వివక్ష చూపొద్దు

**-అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్**

**మెదక్ అర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళల పట్ల వివక్షత చూపరాదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు. నవంబర్ 25న మహిళలపై హింస నిర్మూలన కోసం నిర్వహిస్తున్న అంతర్జాతీయ దినోత్సవంలో భాగంగా సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారు. అందులో భాగంగా మహిళా, శిశు సంక్షేమశాఖ మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై ప్రతిమ సింగ్ సంతకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలపై హింసను నిర్మూలించాలని, వారిపై వివక్ష చూపరాదనే అంశంతో గత నవంబర్ 25 నుండి ఈ నెల 10 వరకు 16 రోజులపాటు వివిధ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం నుండి శుక్రవారం వరకు సెమినార్ల ద్వారా సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, బాల్య ఇవాహాలు, పనిచేసే చోట లైంగిక వేధింపులు, స్త్రీలపై జరుగుతున్న హింసలను ఎలా అరికట్టాలి, ప్రభుత్వం చట్టాల ద్వారా కల్పించిన హక్కులపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పిస్తామని అన్నారు. మహిళలకు సమస్యలు ఎదురైతే 181 హెల్ప్‌లైన్‌కు, బాలికలైతే 1098 హెల్ప్‌లైన్‌కు సమస్యలు తెలిపితే అధికారులు తగు చర్యలు తీసుకుంటారని ప్రతిమ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమాధికారి బ్రహ్మజీ, మహిళా శక్తి కేంద్రం అధికారి సంతోషి, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి విజయనిర్మల, డాక్టర్ నవీన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్..తెలంగాణ నీ అబ్బ జాగీరా

**రమేష్ ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణం**
**మృతుడి కుటుంబానికి**
**రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**
**హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్**



మాట్లాడుతున్న ఈటల రాజేందర్

**గజ్వేల్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):**
ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తెలంగాణ నీ అబ్బ జాగీరా అని హుజూరాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన క్షీరసాగరం రమేష్ (40) డబుల్ బెడ్‌రూం ఇల్లు రాలేదని మనస్థాపంతో సోమవారం సాయంత్రం సిద్దిపేట కలెక్టరేట్ పరిసర ప్రాంతంలో పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకోగా రాత్రికి రాత్రే సిద్దిపేట పోలీసులు ప్రభుత్వా సుపత్రిలో పోస్టుమార్టం చేసి మృతదేహాన్ని అహ్మదీపూర్ గ్రామానికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న ఈటల రాజేందర్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విహెచ్.హన్మంతరావు, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డితో పాటు ప్రతిపక్ష పార్టీ నాయకులు పెద్దఎత్తున అహ్మదీపూర్ గ్రామానికి చేరుకొని మృతుని కుటుంబసభ్యులతో మాట్లాడి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పాలనలో దళితులు, పేదవర్గాలకు న్యాయం జరగడంలేదన్నారు. టిఆర్ఎస్ పార్టీలోకి చేరితేనే సంక్షేమ పథకాలు అందుతాయని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నట్లు వారు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్ళు మంజూరు చేస్తున్నారని, పేదలకు ఇవ్వాల్సిన డబుల్ బెడ్‌రూం ఇళ్ళు పార్టీ కార్యకర్తలకు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. మంత్రి హరీశ్‌రావు నియోజకవర్గంలో 20 సంవత్సరాలుగా ఉంటున్న రమేష్‌కు నాలుగు సార్లు డబుల్ బెడ్‌రూంల లిస్టులో పేరు వచ్చినా స్థానిక కౌన్సిలర్ కేశవరం ప్రవీణ్ తనకు రాకుండా అడ్డుకుంటున్నాడనే మనస్థాపంతో సెల్ఫీ వీడియో తీసుకుంటూ పురుగుల మందు తాగి చనిపోవడం బాధాకరమన్నారు. అతని ఆత్మహత్యకు కారణమైన ప్రతి ఒక్కరిని శిక్షించాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ అయితే న్యాయం జరుగుతుందని, ప్రతిపక్ష పార్టీలకు న్యాయం జరగనివ్వడంలేదని, పోలీసు పహారాలో రాష్ట్ర పాలన సాగుతుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు స్వయంగా పెన్షన్లు, కల్యాణలక్ష్మి, దళితబంధు రావాలంటే టిఆర్ఎస్ పార్టీలోకి రావాల్సిందేనని నిస్సుగ్గగా మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణలో రాచరిక పాలన కొనసాగుతుందని, ప్రజాస్వామ్యం ఉన్నట్లు కనబడటంలేదన్నారు. ప్రతినిత్యం ఏదో ఒక దగ్గర ఆత్మహత్యలు చేసుకుంటున్నా సిఎం కెసిఆర్ నిమ్మకునీరెత్తినట్లు ఉండడం మంచిదికాదన్నారు. ప్రభుత్వం యొక్క దుర్మార్గ పాలన చేయడం వల్లే ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. రమేష్ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, అతని భార్యకు ప్రభుత్వాసుపత్రిలో రెగ్యులర్ పోస్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**డబ్బులు ఇస్తేనే డబుల్ బెడ్‌రూం ఇల్లు**
**ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు డబ్బులు ఇస్తేనే డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేస్తామని చెప్పడంతో పేద అయిన క్షీరసాగరం రమేష్ మనస్థాపంతో పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం అహ్మదీపూర్ గ్రామానికి చేరుకొని రమేష్ కుటుంబాన్ని పరామర్శించి అతని సోదరునికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రమేష్ 20 సంవత్సరాలుగా సిద్దిపేటలో ఉంటూ రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఉన్నప్పటికే అన్ని విధాలా డబుల్ బెడ్‌రూంకు అర్హుడైనా నాలుగుసార్లు డబుల్ బెడ్‌రూం లిస్టులో పేరు వచ్చినా స్థానిక కౌన్సిలర్ ప్రవీణ్ ఆపడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రవీణ్‌పై హత్య కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపాలని డిమాండ్ చేశారు. రమేష్ మృతిచెందగానే సిద్దిపేట పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి రాత్రికి రాత్రే పోస్టుమార్టం చేసి పోలీసు బలగాల మధ్య గ్రామానికి తరలించడం ఏమిటన్నారు. మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటలో జరిగిన సంఘటనకు బాధ్యత వహించి అతని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియాతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. సిఎం నియోజకవర్గంలోనే ఇలాంటి సంఘటనలు జరగడం సిగ్గుచేటన్నారు. రాత్రికి రాత్రే అతనికి పోస్టుమార్టం చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

### సీనియర్ బాల్-బాడ్మింటన్ జిల్లా జట్టు ఎంపిక

**మిరుదొడ్డి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడి మ్మింటన్ అసోసియేషన్ అధ్వర్యంలో సీనియర్ ఉమ్మడి మెదక్ జిల్లా బాలుర జట్టుని స ంకల్ప్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్ ఓల్డ్ ఎంఐజీలో ఎంపిక చేశారు. బాలుర జట్టు నుంచి ప్రసాద్, అశోక్, శశినాయక్,తేజ, శశాంక్‌దేవ్, రామకోటి, నరేష్, అనికేత్, రాజు, స్వామిలు ఎంపికయ్యారు. ఈనెల 9 నుంచి 11 వరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగే 68వ రాష్ట్రస్థాయి సీనియర్ బాల్ బ్యాడి మ్మింటన్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటారు. కార్యక్రమంలో ఎంపిక కమిటీ సభ్యులు మనోహర్‌రావు, పాషా, బాల్ బ్యాడి మ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్య క్షులు శ్రీనివాస్, మెదక్ ఉమ్మడి జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపిటిసి జి.బైరయ్య, ప్రధాన కార్యదర్శి పి.వీ.రమణ



బ్యాల్ బ్యాడి మ్మింటన్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

# రమేష్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం

**బాధిత కుటుంబానికి మంత్రి అండగా నిలుస్తారు**
**టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి**



మాట్లాడుతున్న టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
డబుల్ బెడ్‌రూం ఇల్లు రాలేదంటూ ఆరోపణ చేస్తూ శీలసాగరం రమేష్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని మంత్రి స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మాట్లాడారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల ఎంపిక విషయంలో కౌన్సిలర్లకు, మాజీ మున్సిపల్ చైర్మన్‌కు, నాయకులకు ఎలాంటి ప్రమేయం లేదని, కలెక్టర్ నేతృత్వంలో అధికారులే పారదర్శకంగా విచారణ చేసి ఇళ్లు లేని పేదలను అర్హులుగా గుర్తించారని తెలిపారు. ఇటీవల పంపిణీ చేసిన 280 మందిలో 15 మందిని అధికారులే అనర్హులుగా గుర్తించారని, అందులో రమేష్ పేరు ఉందన్నారు. అయినప్పటికీ తిరిగి విచారణ చేసి 15 మందికి కూడా డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలని మంత్రి నిర్ణయానికి వచ్చారని చెప్పారు. పేదల కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావు చొరవ తీసుకుని 24 వందలకు పైగా డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించారని వివరించారు. అధికారులే లబ్దిదారులను గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఎంపిక చేస్తారని కౌన్సిలర్లు, నాయకులు జోక్యం చేసుకోవద్దని మంత్రి చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. రమేష్ భార్య ఔట్ సోర్సింగ్‌లో ఎఎన్ఎంగా పనిచేస్తుందని, అంతకంటే పేదవారు చాలా మంది ఉన్నారని చెప్పారు. ఏదిఏమైన రమేష్ ఆత్మహత్యకు పాల్పడడం బాధకరమని, అతడి కుటుంబాన్ని మంత్రి ఆదుకుంటారని వివరించారు.

**ప్రతిపక్షాలు శవ రాజకీయాలు మానుకోవాలి**

ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు శవరాజకీయాలు మానుకోవాలని కొండం సంపత్‌రెడ్డి హెచ్చరించారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అర్థం పర్థం లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. డబుల్ బెడ్ రూంల ఎంపికలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఒక్క రూపాయి తీసుకున్నట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తామని, నిరూపించకుంటే నీవు ముక్కు నేలకు రాయాలని రఘునందన్‌రావుకు సవాల్ విసిరారు. నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం మాట్లాడారు. సమావేశంలో కౌన్సిలర్లు, పార్టీనాయకులు గ్యాదరి రవీందర్, నాగ రాజురెడ్డి, గుండ్ల యోగి, తాడూరి సాయిఈశ్వర్ గౌడ్, నాయకం లక్ష్మణ్, సాకి ఆనంద్, వంగ తిరుమల్‌రెడ్డి, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

### రమేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

**-మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**

**గజ్వేల్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):** క్షణికావేశంలో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న అహ్మదీపూర్ గ్రామానికి చెందిన క్షీరసాగరం రమేష్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం రమేష్ మృతదేహానికి పరిశీలించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహ్మదీపూర్ గ్రామంనుండి బతుకుదెరువుకోసం సిద్దిపేటలో నివాసం ఉంటున్న రమేష్ క్షణికావేశంలో మనస్థాపంచెంది ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తీవ్ర విచారం వ్యక్తం చేశారని, వారి కుటుంబానికి ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. గ్రామంలో వ్యక్తిగతంగా రమేష్ కుటుంబానికి అందరం అండగా ఉన్నామన్నారు.

### రమేష్ ఆత్మహత్యకు కారణమైన వారిని శిక్షించాలి

**మాజీ ఎంపి విహెచ్.హన్మంతరావు**

**గజ్వేల్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం దోపిడీ దొంగల ప్రభుత్వమని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేత విహెచ్. హన్మంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన క్షీరసాగరం రమేష్ పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకొని అతని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ సిద్దిపేటలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో కక్షపూరితంగా వ్యవహరించడంతో మనస్థాపానికి గురై రమేష్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. రమేష్ ఆత్మహత్యకు కారణమైన కౌన్సిలర్ కేశవరం ప్రవీణ్‌పై హత్య కేసు నమోదు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నియోజకవర్గంలో ఒక యువకుడు ఆత్మహత్య చేసుకుంటే అతను వచ్చి పరామర్శించకపోవడం సిగ్గుచేటన్నారు. రమేష్ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం విహెచ్.హన్మంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సా రెడ్డి రమేష్ అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు.



రమేష్ పాడె మోస్తున్న విహెచ్.హన్మంతరావు, తూంకుంట నర్సా రెడ్డి

## నేడు దత్త జయంతి

**మెదక్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలో షిర్డిసాయి ఆలయంలో నేడు(బుధవారం) దత్త జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. ఉదయం స్వామి వారి అభిషేకం, దత్తాత్రేయ స్వామి తొట్టేల, అన్నధాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## నర్సాపూర్ నుంచి బాల్‌నగర్‌కు బస్ సౌకర్యం : డిఎం

**నర్సాపూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** నర్సాపూర్‌లోని ఆర్టీసి బస్ డిపో నుండి కొత్తగా నర్సాపూర్ బస్టాండ్ నుండి బాల్‌నగర్‌కు ప్రయాణీకులకు బస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు నర్సాపూర్ ఆర్టీసి బస్ డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ డిపోఅధ్వర్యంలో నర్సాపూర్ నుండి ఉదయం 5 గంటలకు, 8 గంటలకు మరియు 11 గంటలకు నర్సాపూర్ బస్టాండ్ నుండి బాల్‌నగర్ కు ప్రయాణీకుల సౌకర్యార్థం బస్ సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రవించందర్ సూచించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చైర్‌పర్సన్

**కొండపాక, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** లకుడారం గ్రామానికి చెందిన ములుగు రేణుక అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణశర్మ మృతురాలి కుటుంబ సభ్యులను, ఎంపిటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్‌తో కలిసి మంగళవారం పరామర్శించారు. అనంతరం వారు వేర్వేరుగా మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు.

## రక్తదాన శిబిరం

**కొండపాక, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ జాగృతి అధ్యక్షుడు అనంతుల ప్రశాంత్ జన్మదినం సందర్భంగా అయన అభిమానులు మంగళవారం కొండపాకలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మందికిపైగా రక్తదానం చేశారు. ఈ కార్య క్రమంలో మండలంలోని పలు గ్రామాల నుండి యువకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా ప్రశాంత్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. అదే విధంగా మంగోల్ గ్రామంలో సర్పంచ్ కిరణ్‌కుమార్ అధ్వర్యంలో సైతం జన్మదిన వేడుకలు నిర్వహించారు.

## రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించిన ఆలయ చైర్మన్ బిక్షపతి

**కొమురవెల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈనెల 18న శ్రీ స్వామి వారి కళ్యాణం సందర్భంగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అదేశాలమేరకు ఆలయ చైర్మన్ గీస బిక్షపతి పర్యవేక్షణలో హైదారాబాద్, కరీంనగర్ రాజీవ్ రహదారి నుంచి కొమురవెల్లి మల్లికార్జున స్వామి అలయ వరకు చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులను మంగళవారం పరిశీలించారు. బీటీ రోడ్డుకి ఇరువైపుల గ్రావెల్ మట్టి పోస్తూ మరమ్మతుల పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో అలయ ధర్మకర్త నర్ర రఘువీరారెడ్డి, టిఆర్ఎస్‌వి నాయకులు ఎర్పుల మహేష్ పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన యువజన కాంగ్రెస్ నేతలు



రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

**వర్గల్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):** యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని, పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని, త్వరలో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు రాబోతున్నాయని, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు మహబూబ్, సల్మాన్‌మెయిజ్, రాజురెడ్డి, దిలీప్‌రెడ్డి, వెంకటేష్, శ్రీకాంత్, చందు, రమేష్, స్వామి, సందీప్, తౌసిఫ్, అజయ్, నితిన్, నవీన్, కార్తిక్, యోగేశ్వర్, సాయి పాల్గొన్నారు.

## ఘనంగా మహంకాళి దేవాలయ 7వ వార్షికోత్సవం



ఎమ్మెల్యే రఘునందన్‌రావును సన్మానిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మహంకాళి దేవాలయం 7వ వార్షికోత్సవం మంగళవారం ఉమ్మడి కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను ఉమ్మడి కాపు సంఘం అధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అలయ కమిటీ అధ్యక్షులు సత్తు మహిపాల్‌రెడ్డి, దేవరాజు, గున్నల బిక్షపతి, మారుతి శేఖర్, సాన కిష్టయ్య, లింగాల అంజిరెడ్డి, మొగుళ్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసిత రైతులు.. మంత్రి హరీష్‌రావుకు అభివృద్ధి నిరోధకులుగా కనిపిస్తున్నారా ....!?

**హుస్నాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త :**

పెట్టుకున్న పొలం భూములు వదిలి కట్టుకున్న గూడును వదిలి గుండెలు భారంగా మారినా బలవంతంగా విడిచి నవ్వుతూ ఇక్కడి నుండి వెళ్ళాల్సిన అన్నదాతలు రాష్ట్రమంత్రి హరీష్‌రావుకు రాజకీయాలు చేసే నేతల్లా కనిపిస్తున్నారా ముంపుకు గురవుతున్న గౌరవెళ్ళి భూ నిర్వాసితులపై పరోక్షంగా ఘాటు వ్యాఖ్యలు చేయడాన్ని హుస్నాబాద్ డివిజన్‌లోని అక్కన్నపేట మండలం కపూర్‌నాయక్ తండ గ్రామ సర్పంచ్ బానోతు సంతోష్‌నాయక్ తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పక్షాన న్యాయమైన ప్యాకేజీని అందించి సంబరంగా పంపించాల్సిన ప్రభుత్వ పెద్దలు ఇలా బ్లాక్‌మెయిలింగ్ ధోరణితో భయపెట్టడం సరికాదని సంతోష్‌నాయక్ అన్నారు. హుస్నాబాద్‌కు ప్రాతినధ్యం వహించే శాసనసభ్యులు ఒక్కనాడైనా రైతాంగంతో మనసువిప్పి మాట్లాడి వారి ఘోషను విన్నారా అని ప్రశ్నించారు. రైతుల ప్రమేయం లేకుండానే కేవలం అధికారుల సమావేశంలోనూ అలాగే ప్రభుత్వ కార్యక్రమాల్లోనో మాట్లాడి బెదిరించి రైతాంగాన్ని లొంగతీసుకోవాలనుకోవడం సరికాదని సంతోష్‌నాయక్ అన్నారు. ఇప్పటికైనా రైతాంగంతో మాట్లాడి వారి ఇబ్బందులు ఏంటని తెలుసుకుని న్యాయంగా వారికి రావలసిన ప్యాకేజిని అందిస్తే రైతాంగం సంతోషంగా వెళతారని సంతోష్‌నాయక్ చెప్పారు. లేనిపక్షంలో రైతాంగాన్ని బెదిరించే పక్షంలో రైతాంగాన్ని కూడగట్టి వారి పక్షాన పోరాటాలు చేయాల్సి వస్తుందని బానోతు సంతోష్‌నాయక్ హెచ్చరించారు.



మాట్లాడుతున్న కపూర్‌నాయక్ గ్రామసర్పంచ్ సంతోష్‌నాయక్

# బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

**మెదక్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

డా. బిఆర్ అంబేద్కర్ సమాజ మార్గ నిర్దేశకులు అని బిజెపి మండల అధ్యక్షుడు పట్లోరి పోగుల రాజు అన్నారు. మంగళవారం చిన్నశంకరంపేట అంబేద్కర్ వర్థంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ బాటలో ప్రజలు పయనించాలన్నారు. జంగరాయి గ్రామంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిల ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, వనం నర్సింలు, డప్పు స్వామి, శంకర్, మంజుల, ఆకుల రాజు, శ్రీమన్,అశోక్, స్వామి, గడ్డం మైపాల్, కుమార్, వెంకటయ్య, రవి, సిద్దిరాములు, యాదిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

**మెదక్ పట్టణంలో...**

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మెదక్ పట్టణంలోని తపస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా తపస్ అధ్యక్షులు జెడ్డి ఎల్లం మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కారనయదర్శి చల్లా లక్ష్మణ్, మార్గం రాజు, నరేందర్, శ్రీకాంత్‌రెడ్డి, రవీందర్, మధు, మోహన్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...**

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్6 ప్రభాతవార్త:**

మెదక్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత అంబేద్కర్ దేశానికి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక అంశాలు నేటికీ దేశ భవిష్యత్తును నిర్దేశిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరు ఆంజనేయులుగౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సార శ్యాంసుందర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌సింగ్ రాథోడ్, మాజీ కౌన్సిలర్ అయితారం నర్సింలు, మెదక్ పట్టణ ఓబీసీ అధ్యక్షులు భూపతి యాదవ్, మైనార్టీ నియోజకవర్గం, పట్టణ నాయకులు ఇస్మాయిలు, హమీద్, సుఫీ, ప్రభాకర్, రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు దయాసాగర్, దేవదాస్, పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఎనగండ్ల గ్రామంలో...**

**కొల్చారం, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**

బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం ఎనగండ్ల గ్రామంలో ఆయన విగ్రహానికి ఎంపీపీ మంజుల కాశీనాథ్ పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంజుల కాశీనాథ్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

**ఏబీవీపీ ఆద్వర్యంలో...**

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం సామాజిక సమరసత దివస్ సందర్భంగా స్థానిక స్నేహ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ వారి అడుగు జాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి ప్రశాంత్, నగర సంయుక్త కార్యదర్శి శివసాయి, మహిళా కన్వీనర్ అమృత, శ్రీవర్శిని, కార్యకర్తలు సాయి, సతీష్, భాను పాల్గొన్నారు.

**కాట్రియాలలో...**

రామాయంపేట మండలం కాట్రియాల గ్రామ పంచాయతీ పరిధిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 66 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మైలారం శ్యాములు, జైభీమ్ అధ్యక్షుడు ద్యాగల ఎల్లం ఆద్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్రవంతి రాజేందర్, వార్డు సభ్యులు మద్దేరి లింగం, నక్క శంకర్, భాస్కర్ నాయక్, మద్దూరి సిద్దరాములు, మద్ది నర్సింలు, కాట్రియాల రాజుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

**నిజాంపేట మండలంలో...**

**నిజాంపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

నిజాంపేట మండలంలో బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిజాంపేటలో జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్, మాల నాయకుల ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అ సందర్భంగా జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభకు అంబేద్కర్ పేరు పెట్టడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బండారి చంద్రయ్య, దుబాసి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉమ్మడి వెల్దుర్తి మండలంలో...**

**వెల్దుర్తి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**

వెల్దుర్తి, మాసాయిపేట మండలాల్లో మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఘన నివాళులు అర్పించారు. వెల్దుర్తిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి మాల మహానాడు నాయకులు పోతరాజుకుమార్ పూలమాలలువేసి నివాళులర్పించారు. అలాగే మాసాయిపేటలోని 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు అధ్యక్షులు లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి నర్సింలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మాలతి, ఆర్ఐ దన్‌సింగ్, మాసాయిపేట సర్పంచి మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచి నాగరాజు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి మాదిగ, తెలంగాణ భీం ఆర్మీ మెదక్ జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్, బీజేపీ మండల అధ్యక్షులు వేణుగోపాల్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



రామాయంపేటలో అంబేద్కర్ నివాళులర్పిస్తున్న దృశ్యం

**రంగంపేటలో...**

**కొల్చారం, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రంగంపేట గ్రామ ఉప సర్పంచి మచ్చ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రంగంపేటలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బండి రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిట్కుల సురేష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వంజరి మల్లేశం, పీఏసీఎస్ డైరెక్టర్ దుర్గేష్‌గౌడ్, ఉప్పరి సంగమేశ్వర్, సిద్ధిరాములు, గౌస్‌పాషా, కోట కృష్ణ, మెతుకు నర్సింలు పాల్గొన్నారు.

**అన్ని గ్రామాలలో...**

మండల పరిధిలోని సంగాయిపేట, పైతర, చిన్న ఘనపూర్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్రె ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళులు అర్పించడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్రె ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బొబ్బిలి ఇందిరా ప్రియదర్శిని సందీప్, వెల్మకన్నె సంతోష ఎల్లేశం, మారెల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సాపూర్ మండలంలో...**

**నర్సాపూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త.**

నర్సాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలో మంగళవారం బిఆర్ అంబెద్కర్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీ అధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, కమిషనర్ వెంకట్ గోపాల్ ఆధ్వర్యంలో అంబెద్కర్‌కు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. బిజెపి నాయకుల కౌన్సిలర్ల అధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్ పార్క్‌లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వనముల బుచ్చేష్‌యాదవ్, గోడ రాజేందర్, ఎరుకలి యాదగిరి, నాయకులు గుండం శంకర్, రింగుల ప్రసాద్, నల్ల ఆంజనేయులు, దేవేందర్‌యాదవ్, నీరుడి చంద్రయ్య తో పాటు జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేటలో అంబేద్కర్‌కు నివాళ్ళుర్పిస్తున్న దృశ్యం



కాట్రియాలలో అంబేద్కర్‌కు నివాళులుర్పిస్తున్న దృశ్యం

**టిడిపి ఆధ్వర్యంలో...**

టిడిపి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ హెచ్ వెంకట రమణారావు ఆధ్వర్యంలో నర్సాపూర్‌లోని చిల్డ్రన్ పార్క్ లోగల అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సురేఖ సంతోస్‌గుప్త, భూమేష్,జిల్లా అధికార ప్రతినిధి కృష్ణ, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కొండి కుమార్, నాయకులు ప్రవీణ్, ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు ముత్యం సుదర్శన్‌మాదిగా, వాల్మీకిమాదిగా దుర్గయ్య పాల్గొన్నారు

**హన్మంతాపూర్‌లో...**

నర్సాపూర్ మున్సిపాల్టీలోని 1వ వార్డు హన్మంతాపూర్‌లో కౌన్సిలర్ టిఆర్ఎస్ నేత అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**అచ్చంపేట...**

మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో అంబెద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ యువజన సంఘం నాయకులు ఎర్రలింగం, బోడ ప్రభాకర్, ఎర్ర సురేష్, బోడ శ్రీకాంత్, బోడ విష్ణు, నందు, మల్లేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈమేరకు నర్సాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో బారతరత్న ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబెద్కర్ 66 వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



మెదక్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న తపస్ నాయకులు



మెదక్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఎనగండ్లలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ మంజుల కాశీనాథ్



నిజాంపేట్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు



వెల్దుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



రంగంపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



నర్సాపూర్‌లోని చిల్డ్రన్ పార్క్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వెంకటరమణారావు



హన్మంతాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న టిఆర్ఎస్ నేతలు

## గాయిత్రి యజ్ఞంకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

**నర్సాపూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** కొత్త సంవత్సరం 2023 జనవరి 2 నుండి 4 వరకు రంగంపేట శ్రీ మదనానంద సరస్వతి పీఠంలో నర్సాపూర్ బ్రాహ్మణ సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న అక్షర లక్షల గాయిత్రి మహ యజ్ఞ మహోత్సవానికి ఆహ్వానిస్తు మంగళవారం స్తానిక ఎమ్మెల్యే సిహెచ్. మదన్‌రెడ్డి కి బ్రాహ్మణ సంఘం సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. అక్షర లక్షల గాయిత్రి మహాయజ్ఞానికి రావాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సమయంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కలిసిన వారిలో జిల్లా బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మధుశ్రీశర్మ, జిల్లా ఉపాధ్యక్షులు హరిశర్మ, నర్సాపూర్ డివిజన్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు హరిప్రసాద్‌శర్మ, ప్రధాన కార్దదర్శి మానిక్‌శర్మ తదితరులున్నారు.



మదన్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న బ్రాహ్మణ సంఘం సభ్యులు




విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి అనిత

## వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

**నర్సాపూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నర్సాపూర్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కాగా ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి అనిత చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో న్యాయవాదులు సత్యనారాయణ, శ్రీనివాస్‌గౌడ్, స్వరూప, ప్రకాష్, మధుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే ప్రతి ఒక్కరికీ పూర్తి న్యాయం : ఎమ్మెల్యే

**శివ్వంపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**

బంగారు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ పూర్తిన్యాయం జరుగుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చంది గ్రామ శివారులోని జేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ శ్రీనివాసచారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారని అన్నారు. పక్కా గృహాలులేని పేదలకు త్వరలోనే ఇండ్ల మంజూరుకు కృషి చేస్తున్నట్లు మదన్‌రెడ్డి గుర్తు చేశారు. త్వరలోనే శివ్వంపేటకు రాష్ట్ర మంత్రి హరీష్‌రావును ఆహ్వానించి తాము చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభింపచేయిస్తామన్నారు. ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ పేదింటి ఆడపడుచుల వివాహాలకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం వరంగా మారిందన్నారు. జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త మాట్లాడుతూ సిఎం కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు వై. రమణాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, సర్పంచులు ఫణి శశాంక్ శర్మ, కంజర్ల శ్రీనివాస్ యాదవ్, గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యులు దశరథ, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి




మాట్లాడుతున్న శ్రీలింగం శ్రీధర్‌జీ

## దేశ సేవ చేయడానికి యువత సిద్ధంగా ఉండాలి

### ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ శ్రీలింగం శ్రీధర్‌జీ

**నర్సాపూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** యువత దేశ సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ శ్రీలింగం శ్రీధర్‌జీ పేర్కొన్నారు. మంగళవారం నర్సాపూర్‌లోని సాయికృష్ణ గార్డెన్‌లో నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాల్లో భాగంగా నర్సాపూర్ మండల ఉత్సవ సమితి ఆధ్వర్యంలో యువ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి శ్రీలింగం శ్రీధర్‌జీ మాట్లాడుతూ, యువకులు మానసికంగా శారీరకంగా బలంగా ఉండి దేశ సేవలో పాల్గొనాలన్నారు. స్వామివివేకానంద చూసిన బాటలో పయనించాలని ఆయన ఆశయాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ్ వనముల ఓంకార్, జిల్లా ఉత్సవ సమితీ సభ్యులు నర్సింహ్మారెడ్డి, మధుశ్రీశర్మ,నర్సాపూర్ మండల ఉత్సవ సమితీ సభ్యులు వీరప్పగురుజీ, పల్లె నర్సింహ్మారెడ్డి, సార మల్లేషం, పిల్లి భూమేశ్, మహేందర్‌రెడ్డి, నోముల సుధాకర్, నాయకులు అశోక్, బసప్ప, వేణుగౌడ్, ప్రేమ్‌నాథ్, చిన్న ప్రేమ్ శివ్వంపేట ఉత్సవ సమితీ సభ్యులు, సంఘ్ పెద్దలు, స్వయం సేవకులు, వివిద సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**మెదక్ అర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** మెదక్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.3,85,500 విలువైన చెక్కులను ఇఫ్కో జాతీయ డైరెక్టర్ ఎం. దేవేందర్‌రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులు చేసి అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నగదు మంజూరు చేసి భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజు, హవేళిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రాగి అశోక్, చింతల నర్సింలు, సాయిరెడ్డి, కిష్టారెడ్డి, అనిల్‌రెడ్డి, ఉమర్, ముజీబ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

**జిల్లాలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు**

**విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలువేసి ఘననివాళులు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.అర్. అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను మంగళవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు.

**సిద్దిపేట దళిత సంఘం ఆధ్వర్యంలో**

సిద్దిపేట దళిత సంఘాల డివిజన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.అర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సాకి అనంద్, గ్యాదరి రామస్వామి, తండా భూమయ్య, బత్తుల శ్రీనివాస్, జక్కుల రాజు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

చిన్నకోడూరులో బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ బి.అర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పిట్ల పర్శరాములు, అక్కి సంతోష్ కుమార్, భూమేష్‌గౌడ్, శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, సంపత్ తదితరులు అ ంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మాచాపూర్, అనంతసాగర్, మేడిపల్లి, చంద్లాపూర్, రామంచ తదితర గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే చిన్నకోడూరులో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టిఅర్ఎస్ నాయకులు కాముని శ్రీనివాస్, ఇట్టబోయిన శ్రీనివాస్, పానుగంటి శారదరమేష్, మాల సంక్షేమ సంఘం నాయకులు కడారి కనకయ్య, గుడుమల్ల రాజలింగం, తిరుపతి, ప్రభాకర్, పిట్ల మల్లేశం, గాజుల బాబు, చంద్రకళ రవిగౌడ్, హరిపురి సంతోషి విక్రమ్, అవుదుర్తి మహేందర్, కాల్వ ఎల్లయ్య, శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్, అరుట్ల బాలయ్య, గుడుమొల్ల రవి, కన్నారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**బెజ్జంకిలో...**

66వ వర్ధంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దీటి బాలనర్సు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవిత, సర్పంచ్ ధ్యావనపల్లి మంజుల, బోనగిరి శ్రీనివాస్ తదితరులు అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు పాకల మహిపాల్‌రెడ్డి, ఎలుక దేవయ్య, దేవదాసు, మల్లేశం, సుధీర్, శ్రీనివాస్, భూమయ్య, శేషు, పర్శరాములు, బాబు, సంపత్, శరత్, గంగారం, రాజు, శంకర్, బాబు, రాజు, వీరేశం, పోచవ్వ రామంచ మల్లేశం, లింగాల కిషన్ సంపత్ పాల్గొన్నారు.

**నంగునూర్‌లో...**

మండల పరిధిలోని పాలమాకుల, ముండ్రాయి, రాజగోపాల్‌పేట, నంగునూర్, నర్మేట గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో డాక్టర్ బి.అర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార యక్రమంలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ కుమార్, ఉప సర్పంచ్ వేముల వెంకట్‌రెడ్డి,, వెల్పుల బాలయ్య, పరమేశ్వర్ పాటు అంబేద్కర్ యూత్ సభ్యులు రాజ్‌కుమార్, పంగ రవి, పంగ సంపత్, పంగ లింగం, రాగుల పర్శరాములు, నగేష్, రవికుమార్, రాంబాబు, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో...**

మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపిటిసి సుతారి నర్సింలు, టిఅర్ఎస్ నాయకులు కుమార్,రాధాకృష్ణ, దార మల్లయ్య, దార స్వామి,చంద్రం పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. భూంపల్లి అక్బర్‌పేట చౌరస్తాలో అంబేద్కర్ చిత్ర పటానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మోతే గ్రామంలో సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు బోరం రాజేశ్వర్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అందే గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**తొగుటలో...**

తొగుట మండల కేంద్రంలో టిఅర్ఎస్ అధ్వర్యంలో డాక్టర్ బి.అర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కొమురయ్య, శ్రీనివాస్, కనకయ్య, కంకణాల నర్సింలు, కొండల్‌రెడ్డి, నర్సింలు, సుతారి రమేష్, చంద్రారెడ్డి, పోచయ్య, శ్రీనివాస్‌గౌడ్, అరుణ్‌కుమార్, ప్రభాకర్, నితిన్, నవీన్‌కుమార్, నరేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**కొండపాకలో...**

కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసరి లింగరావు అధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తిరుపతి, సిద్దులు,భానుప్రకాష్, మహేష్, అరిఫ్, బాబు, నరేష్, ప్రభాస్, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని మంగోల్‌లో సర్పంచ్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతివేడుకలు నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే దుద్దెడ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ అరేపల్లి మహాదేవ్‌గౌడ్, సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండెల్లి అంజనేయులు, సంఘం అధ్యక్షులు కిషన్, నాయకులు లక్ష్మణ్, పెద్దంకుల శ్రీనివాస్‌గౌడ్, శివకుమార్ పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్ మండలంలో...**

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):** మండలంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పలు పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి బాలేషంగౌడ్, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో-అప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, ఎంపిటిసి కవితశ్రీనివాస్‌రెడ్డి, తెరాస గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ద నాగరాజు, మాజీ అధ్యక్షుడు కొంపల్లి శ్రీను, వార్డు సభ్యులు మహేష్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, నాయకులు మరాటి కృష్ణమూర్తి, రామస్వామి, కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య, వార్డు సభ్యులు మచ్చ గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**ములుగు మండలంలో...**

**ములుగు, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ బహిలంపూర్ గ్రామంలో మంగళవారం అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల తెరాస ఉపాధ్యక్షుడు యంజాల అయిలయ్యయాదవ్, నాయకుడు మధుసూదన్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్‌గౌడ్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

**నెంటూర్‌లో...**

**వర్గల్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం నెంటూర్ గ్రామంలో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నెంటూర్ గ్రామ బిజెపి బూత్ అధ్యక్షుడు రంగు ప్రదీప్‌గౌడ్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి కిచ్చుగారి పాండు, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ ఎర్రవల్లి మధుగౌడ్, నాయకులు పార్వతి ప్రవీణ్‌గౌడ్, సిహెచ్.అనిల్, రంగు సుబ్బుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో...**

**హుస్నాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త** బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు నేతృత్వంలో అంబేద్కర్‌చౌరస్తాలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఇదే తరహాలో అంబేద్కర్‌నగర్‌లోని మాదిగల సంఘం భవనం వద్ద దళిత సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రమౌళి, నాయకులు బత్తుల రవితో పాటు పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు క్యాతం వెంకటరమణ,ఫిలిం సెంట్రల్‌బోర్డు సభ్యురాలు లక్కిరెడ్డి తిరుమల,నాయకులు పట్టణ కౌన్సిలర్ కోమటి స్వర్ణలత సత్యనారాయణ,అసెంబ్లీ కన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, మహిళామోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తోట స్వరూప, బిజెపి జిల్లా ప్రదాన కార్యదర్శి కందుకూరి సతీష్, ఉపాధ్యక్షులు పోలోజు రవిందర్, భోగ మహేష్కర్,



జగదేవ్‌పూర్‌లో అంబేద్కర్‌విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



బహిలంపూర్‌లో అంబేద్కర్‌విగ్రహానికి పూలమాలవేస్తున్న దృశ్యం

అకోజు అరుణ్‌కుమార్, బోనగిరి రవి,బొప్పిశెట్టి భీమేశ్వర్, పోలోజు రాజేందర్, అశాధపు శ్రీనివాస్, నాయకులు జున్నోజు శ్రీకాంత్‌చారి,తగరం లక్ష్మణ్ పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో...**

మండల కేంద్రంలో బిజెవైఎం మండల అధ్యక్షులు కొయ్యడ కార్తీక్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళి అర్పించారు. ఆత్మవిశ్వాసమే శ్వాసగా అక్షరాన్ని ఆయుధంగా మలిచి ప్రపంచ ఎల్లలు దాటించిన మహోన్నతమూర్తి అంబేద్కర్ అని కొనియాడారు.

**వడ్డేపల్లి ఉన్నత పాఠశాలలో...**

**రాయపోల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త** పేద ప్రజలకు అంబేద్కర్ ఆదర్శప్రాయుడని వడ్డేపల్లి సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాయపోల్ మండల పరిధిలోని వడ్డేపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, నర్సింగరావు, తులసీదాస్, మెట్టయ్య, మధుసూదన్‌రెడ్డి, వర ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు

**గజ్వేల్‌లో...**

**గజ్వేల్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):** భారతజాతి ముద్దు బిడ్డ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మాజీ జెడ్‌పిటిసి బొల్లారం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలో మంగళవారం పిసిసి డెలిగేట్ సభ్యుడు మాదాడి జశ్వంత్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, గొప్ప మహనీయుడు అంబేద్కర్ అన్నారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల రవిగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజ్గర్, సుదర్శన్, నాగరాజు పాల్గొన్నారు.

**బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...**

గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారథిరాజు ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ 66వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు వల్లంకొండ శ్రీనివాస్, అశోక్‌రెడ్డి, ఎన్నెల్లి స్వామి, నర్సింహ్మాచారి, అరుణ్‌కుమార్, బాలముకుందరెడ్డి పాల్గొన్నారు.

**దుబ్బాకలో...**

**దుబ్బాక, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా దుబ్బాక పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే రఘునందన్‌రావు పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ శ్రీనివాస్‌రెడ్డి, బిఎస్‌పి పార్టీ ఇంచార్జీ పర్స రవి, జింక సంజీవ్, దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రాహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యంగా నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప మేధావి అన్నారు.

**మర్కుక్ మండలంలో...**

**మర్కుక్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాలని యాదగిరి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకలకనకయ్యముదిరాజ్, ఉపసర్పంచ్ స్వాములు ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన వర్గాల వికాసానికి పాటుపడిన మహనీయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింలు, ఉత్సవ కమిటీ సభ్యులు కనకరాజు, కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, విఆర్ఎ రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.



సిద్దిపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



చిన్నకోడూరులో నివాళులర్పిస్తున్న దృశ్యం



మిరుదొడ్డిలో నివాళులర్పిస్తున్న దృశ్యం



దుద్దెడలో నివాళులర్పిస్తున్న దృశ్యం



నెంటూర్‌లో అంబేద్కర్‌విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



హుస్నాబాద్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



వడ్డేపల్లి పాఠశాలలో నివాళులు అర్పిస్తున్న దృశ్యం



గజ్వేల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తదితరులు



దుబ్బాకలో అంబేద్కర్ విగ్రాహానికి పూల మాల వేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు తదితరులు



చేబర్తిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మేకల కనకయ్యముదిరాజ్ తదితరులు

**బండకాడి నర్సింలు కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చిన**

## హామీలను నెరవేర్చాలి : చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), డిసెంబర్ 6, ప్రభాతవార్త:** గత సంవత్సరం దుబ్బాక మండలంలో ఉన్న చిట్టాపూర్ గ్రామా శివారులో కారు బోల్తా పడి ఇద్దరు మృతి చెందగా మృత దేహాలను బయటి తీసే క్రమంలో ఎనగుర్తి గ్రామానికి చెందిన బండకాడి నర్సింలు అదే బావిలో మృతిచెంది నేటికి ఒక సంవత్సరం గడుస్తున్న ప్రభుత్వం మృతుని కుటుంబానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలేదని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని చిట్టాపూర్ గ్రామ శివారులో ప్రమాదానికి కారణమైన బావిని పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కారు బోల్తాపడి బావిలో పడి ఇద్దరు మృతి చెందగా మృత దేహాలను బావిలో నుండి బయటికి తీయడానికి స్థానిక ఎమ్మెల్యే రఘునందన్ రావు సోషల్ మీడియా ఆర్భాటాల కోసం ఎనగుర్తి గ్రామానికి చెందిన బండకాడి నర్సింలును పొట్టన పెట్టుకున్నాడని ఆరోపించారు. సహాయ చేద్దామని వస్తే చివరికి తన ప్రాణాన్ని మింగారన్నారు. నర్సింలు మృతితో కుటుంబం రోడ్డున పడ్డారన్నారు.ఆరోజు బావిలో పడి మృతి చెందిన నర్సింలు కుంటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చకపోవడం దుర్మార్గమైనచర్య అన్నారు. అలాగే బావి చుట్టు ప్రమాదాలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**హబ్సీపూర్‌లో రెండు పడకల ఇళ్ల నిర్మాణం ఎక్కడా....**

గూడు లేని పేదల కోసం తెలంగాణ సర్కార్ ఇండ్లను అందించాలనే లక్ష్యంలో భాగంగా దుబ్బాక మండలంలోని హబ్సీపూర్ గ్రామంలో గత నాలుగు సంవత్సరాల క్రితం ఇండ్ల నిర్మాణం కోసం శంఖుస్థాపన చేసిన నేటికి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న రెండు పడకల ఇండ్ల నిర్మాణం చేపట్టక పోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైతేనే మల్లి తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాతూరి వెంకటస్వామి గౌడ్, కోనాపురం బాలుయాదవ్, వడ్ల ప్రభాకర్, కోరంద రవీందర్ రెడ్డి,కడవెరుగు నాగరాజు, మమ్ముగౌడ్, బాలాగౌడ్, యాదవ రెడ్డి, పల్లె అనిల్, స్వామి, తరుణ్, లింగాగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

**గ్లోరియస్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా టైటస్‌రెడ్డి**

**గజ్వేల్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):** గ్లోరియస్ పాస్టర్స్ ఫెలోషిప్ గజ్వేల్ అధ్యక్షునిగా పాస్టర్ చాడ టైటస్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా నూతన కార్యవర్గంలో నన్ను ఎన్నుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. వారితో పాటు గౌరవ అధ్యక్షుడు ఇశ్రాయెల్, ఉపాధ్యక్షునిగా యేసురాజు, ప్రధాన కార్యదర్శిగా దయారత్నం, సహాయ కార్యదర్శిగా రామ్‌సన్, ట్రెజరర్‌గా అమృతరావు, సలహాదారులు, సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

**రాజకీయపక్షాలతో సమావేశమైన పరిపాలనాధికారి**

**హుస్నాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త :** యువతనుండి ఓటరుకార్డు కోసం నమోదు చేసుకున్న అంశాలపై వివిధ రాజకీయ పక్షాల నాయకులతో ఆర్‌డివో కార్యాయలంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్‌లోని పలు రాజకీయపార్టీల నేతలు సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన ఓటరు నమోదులో అభ్యంతరాలు, ఆక్షేపణలు పరిశీలించుకుని నూతన ఓటర్లకు ఓటును నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారి సూచించారు.అలాగే ప్రతీ పోలింగ్ స్టేషన్ వారిగా పోలింగ్ ఏజెంటులను నియమించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో డివిజనల్ అదికారితో పాటు హుస్నాబాద్ తహసీల్దార్ గియాస్‌ఉన్నీసాబేగం పాల్గొన్నారు.

# రమేష్ మృతికి కారణమైన వారిని అరెస్టు చేయాలి

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణంలో యువకుడు రమేష్ మృతికి కారణమైన కౌన్సిలర్ ప్రవీణ్ పదవి నుంచి తొలిగించడంతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సుపై నాన్ బెయిలెబుల్ కేసులు నమోదు చేయాలని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఇమామ్, డిసిసి ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మల యాదగిరిలు డిమాండ్‌చేశారు. పట్టణంలోని పాత బస్టాండు వద్ద డబుల్ బెడ్‌రూం ఇల్లు రాలేదన్న కారణంతో ఆత్మహత్యకు పాల్పడ్డ రమేష్ మృతిపట్ల విచారం వ్యక్తం అందుకు కారకులైన ప్రవీణ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు ప్లెక్సీలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇమామ్ ఆధ్వర్యంలో మంగళ వారం దహనం చేశారు. రమేష్‌ను అధికారులు డబుల్ బెడ్ రూంకు అర్హులుగా నాలుగు మార్లు గుర్తించిన కౌన్సిలర్ అభ్యంతరం చెప్పడంతోనే ఇళ్లు రాలేద న్నారు. రమేష్ మృతదేహానికి రాత్రి రాత్రే పోస్టు మార్టం చేసి అయన ఊరికి అధికారులు ఎలా తరలి స్తారని మండిపడ్డారు. రమేష్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకొకుంటే మంత్రి క్యాంపు కార్యాలయం ఎదుట అందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, లక్ష్మీ, కలిమొద్దీన్,సయ్యద్ అతీక్, అజ్జుయాదవ్, గ్యాదరి మధు, సలీం, అనిల్, రమేష్, నర్సవ్వ, హసునుద్దీన్ స్వప్న పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో మంత్రి దిష్టిబొమ్మ దహనం**

రమేష్ మృతికి కారణమైన కౌన్సిలర్ ప్రవీణ్‌తో పాటు మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సుపై కేసు నమోదుచేసి వెంటనే అరెస్టుచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తా వద్ద డబుల్ బెడ్ రూం ఇల్లు రాలేదన్న కారణంతో ఆత్మహత్యకు పాల్పడ్డ రమేష్ మృతిపట్ల విచారం వ్యక్తం చేస్తూ మృతికి కారణమైన వారిని అరెస్టు చేయక పోవడం వెనక మంత్రి హరీష్‌రావు హస్తం ఉందని అరోపిస్తూ మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి రూ.50 లక్షల ఎక్సిగ్రేసియా చెల్లించాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. మంత్రి హరీష్‌రావు అండదండలతోనే టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు రెచ్చిపోతున్నారని మండిపడ్డారు.

కౌన్సిలర్ ప్రవీణ్‌తో పాటు రాజనర్సును అరెస్టు చేయకుంటే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. కార్య క్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, గుండ్ల జనార్ధన్, శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి వేణు, సురేష్‌గౌడ్, శివకుమార్, బైరి శంకర్, సత్యనారాయణ, రాజు, శ్రీనివాస్,



కౌన్సిలర్, మాజీ మున్సిపల్ ప్లెక్సీలను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మంత్రి హరీష్‌రావు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి శ్రేణులు

**ప్రవీణ్‌ను టిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి**

**గజ్వేల్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):** రమేష్ ఆత్మహత్యకు కారణమైన సిద్దిపేట కౌన్సిలర్ కేశవరం ప్రవీణ్‌ను టిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి అతనిపై హత్య కేసు నమోదు చేయాలని ఫార్మసీ ఫర్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్‌గౌడ్, హర్షికలు డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో రమేష్ కుటుంబాన్ని పరామర్శించి రూ.2 లక్షలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు పేదల వద్ద లంచాలు, కమీషన్లు తీసుకోవడం మూర్ఖత్వమన్నారు. సంఘటన జరిగి 24 గంటలు గడుస్తున్నా టిఆర్ఎస్ పార్టీ నాయకులు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రవీణ్‌పై కేసు నమోదు చేసి రిమాండ్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్య చేసుకోవడంతోపాటు ప్రజాప్రతినిధుల అరాచకంతో ఇలాంటి సంఘటనలు అక్కడక్కడ జరుగుతున్నాయన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు వారధిలా ఉండాలని, కమీషన్లు ఇస్తేనే పనులు జరుగుతాయని బహిరంగంగా చెప్పుకోవడం మంచిపద్దతికాదన్నారు.రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, రూ.50లక్షల నష్టపరిహారం చెల్లించాలన్నారు.

**ఇద్దరికి డెంగ్యూ వ్యాధి.. ఆసుపత్రికి తరలించిన వైద్యబృందం**

**హుస్నాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** పట్టణంలోని 20వవార్డు అలాగే ఎనిమిదవ వార్డులో డెంగ్యూవ్యాధి సోకిన ఇరువురిని ఆసుపత్రులకు తరలించి వారి ఇంటి పరిసరాల్లో దోమలమందును ఆ వార్డు కౌన్సిలర్లు వాలా సుప్రజనవీన్‌రావు,మ్యాదరబోయిన వేణులతో కలిసి వైద్యసిబ్బంది పిచికారీ చేయించారు.ఈ సందర్భంగా ఎలాంటి వైరస్‌లు సోకకుండా తగిన జాగ్రత్తలను పాటించాలని తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యాదిగ్రస్థుల కుటుంబాల వారికి సూచించారు.20వ వార్డులో పల్వోజు శ్రీనివాస్ ఇంటితో పాటు ఎనిమిదవ వార్డులోని గొర్ల అజయ్‌ల కుటుంబాలకు వారు పిచికారీ చేసి గతిన సూచనలు అందచేశారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి జి రామ్మూర్తి,హెల్త్ అసిస్టెంట్ ఉల్లంగుల కనకయ్య,కె సంపత్‌కుమార్,వంగ రవిందర్‌రెడ్డి,ఏఎన్ఎంలు ఇందిరా, ప్రేమలత, ఆశ కార్యకర్తలు పచ్చిమట్ల అనిత, దబ్బెట జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని పర్యవేక్షించిన డిఈడిపి**

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో విద్యుత్‌ను ఏ విధంగా ఉపయోగించుకుంటున్నారనే విషయాన్ని సిద్దిపేట జిల్లా డిఈడిపి చెంచన్న పర్యవేక్షించారు. విద్యుత్ వినియోగాన్ని మీటర్‌ద్వారా సక్రమంగా వినియోగించుకుంటున్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. సకాలంలో బిల్లులను చెల్లించి విద్యుత్ సేవలను వినియోగించుకోవాలని సూచించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది శ్రీనివాస్, ఎంపిడిఓ సిబ్బంది అనిత, ఎల్లం, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.



మాజీ మంత్రి సునితా లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న బాలాగౌడ్

## దుర్గమ్మను దర్శించుకున్న మాజీ మంత్రి

**పాపన్నపేట, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయాన్ని మంగళవారం మాజీ మంత్రి, మహిళా శిశు సంక్షేమ కమీషన్ చైర్మన్ సునీతీ లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న సునితా లక్ష్మారెడ్డిని ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మంజీరాపాయల్లో పాదప్రక్షాళన చేసుకుని ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లక్ష్మారెడ్డికి ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందచేయగా ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గొర్రె వెంకట్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు యాదయ్య, బాగారెడ్డి, ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రవి, మహేష్, యాదగిరి, నర్సింలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి సన్మానం



మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న బావసార్ క్షత్రియ వెల్ఫేర్ సభ్యులు

**పటాన్‌చెరువు, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని బావసార్ క్షత్రియ వెల్ఫేర్ సభ్యులు ఘనంగా సత్కరించారు. మంగళవారం వెల్ఫేర్ సభ్యులు మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యేను కలుసుకుని శాలువా, పూలతో సన్మానించారు. ఎమ్మెల్యే సహకారం వెల్ఫేర్ సభ్యులపై ఉండాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో క్షత్రియ వెల్ఫేర్ అధ్యక్షులు విశ్వనాథ్, రాంకిషన్, అముల్, దీపక్, అశోక్, రమేష్, గోకుల్ దాస్, యాదగిరి, వివేక్, క్షత్రియ కుల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి అంబేద్కర్ : ఎమ్మెల్యే



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**గుమ్మడిదల, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కానుకుంట కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎంపీపీ సద్ది ప్రవీణవిజయభాస్కర్‌రెడ్డి, అంబేడ్కర్ నేషనల్ అవార్డు గ్రహీత తుడుం శ్రీనివాస్, నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మొగులయ్య, మండల పార్టీ అధ్యక్షుడు హుస్సేన్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు నీరుడి రమేష్, గ్రామ అధ్యక్షులు రవి, మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండగళ్ల వెంకటేష్, వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘం సభ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరివాడు : కౌన్సిలర్

**రామచంద్రాపురం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈఎస్ఐరోడ్, మ్యాక్ సొసైటీలోగల ఆయన విగ్రహానికి మంగళవారం భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అంబేడ్కర్ అందరివాడన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పనగేష్ యాదవ్, డివిజన్ టిఆర్ఎస్ నాయకులు, కాలనీ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్లు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



కంగ్టిలో అంబేద్కర్ వర్ధంతిని జరుపుకుంటున్న కెవిపిఎస్ నాయకులు

**కంగ్టి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** కెవిపిఎస్ ఆధ్వర్యంలో సంఘం మండల అధ్యక్షుడు రాహుల్ కంగ్టిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి, మానవతవాధి, అందరివాడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాహుల్ సహాయ కార్యదర్శి విఠల్, సుధాకర్, పవన్, అబ్రహం, అశోక్, శ్రీకాంత్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### కందిలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**కంది/రాయికోడ్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** కంది, రాయికోడ్ మండలాల్లో మంగళవారం అంబేద్కర్ వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు యువజన సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. కందిలో స్టడీ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి టార్చ్ కమిటి అధ్యక్షులు బి మల్లేశం, సర్పంచ్ విమల వీరేశం, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సిహెచ్ మహేందర్, ఎంపిటిసి సభ్యులు నందకిశోర్, నాయకులు సాయిరాం, శంకరయ్య, గోపి, సత్తి గౌడ్, నాగరాజు, జెల్ల మధు, హేమంత్, సురేష్, రాంబాబు, రాజు పాల్గొన్నారు.

### జ్ఞానజ్యోతి అంబేద్కర్ : ఎమ్మెల్యే క్రాంతికిరణ్

**అల్లాదుర్గం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** చీకటి బతుకుల్లో వెలుగులు నింపిన జ్ఞానజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని అల్లాదుర్గంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ చిత్రపటానికి చంటి క్రాంతి కిరణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో టెలికమ్ అడ్వైజర్, మాజీ ఎంపీపీ డి కాశీనాథ్, అల్లాదుర్గం పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లెగడ్డ నర్సింలు, అల్లాదుర్గం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు అంజి యాదవ్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దశరథ్, సర్పంచ్‌లు, ఎం బేతయ్య, రంజిత్, కొర్మొని ప్రభు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్‌నాయకులు దుర్గారెడ్డి, బచ్చు రమేశ్, అలీ హుస్సేన్, చెన్నప్ప, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అల్లాదుర్గంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



హత్నూరలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



హద్నూర్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం



దోవూర్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న యువకులు



చౌటకూరులో...



మోర్గి మోడల్ పాఠశాలలో...



జహీరాబాద్‌లో ఎమ్మెల్యే మాణిక్‌రావు...



జహీరాబాద్‌లో టిపిసిసి సభ్యులు నరోత్తం తదితరులు



ఝరాసంగంలో...

# గ్రామ గ్రామాన ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**సంగారెడ్డి బ్యూరో డిసెంబరు 6,ప్రభాతవార్త:** భారత రాజ్యంగ నిర్మాత, భారతరత్న, బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని మంగళవారం సంగారెడ్డిలో వివిధ సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించారు. బిజెపి ఎస్సీ మోర్చ అధ్యక్షుడు అశ్వంత్ ఆధ్యర్యంలో సంగారెడ్డిలోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,కౌన్సిలర్ పొన్న రాజేందర్‌రెడ్డి ఆధ్యర్యంలో ఆ పార్టీ నాయకులు పోతిరెడ్డి పల్లిలోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాండు, ఇంతీయాజ్, అజ్గర్, శంకర్ పాల్గొన్నారు. మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు జనార్ధన్, ఉపాధ్యాక్షులు బి.మల్లేశం, మురళీ, ప్రధాన కార్యాదర్శి జె.మధుసూధన్, రత్నాకర్‌న్యాయవాది తదితరులు పాల్గొన్నారు. బహుజన నాయకుడు పోలీసు రాంచందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఫోరమ్ ఫర్ బెటర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యాక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ అధ్యక్షులు శ్రీధర్ మహింద్రా, ఉపాధ్యక్షులు సజ్జాద్‌ఖాన్, ప్రదానకార్యదర్శి ఎ.మహేష్‌కుమార్, సహాయ కార్యాదర్శి శ్రీకాంత్, పాండురంగం, సభ్యులు సాయి వరాల, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

**హత్నూర మండలంలో...**

**హత్నూర, డిసెంబరు 6, ప్రభాతవార్త:** బిఆర్ అంబేదక్కర్ వర్ధంతిని మంగళవారం హత్నూర మండలంలో వివిధ సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించారు. హత్నూర, దౌల్తాబాద్, గుండ్ల మాచునూర్, కొన్యాల, ముచ్చర్ల, మంగాపూర్ తదితర గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. హత్నూరలో జరిగిన కార్యాక్రమంలో వార్డుసభ్యులు ఆసీఫ్, నాయకులు పి.యాదగిరి, సరే కృష్ణ, సత్యం, శంకర్, కె.శేఖర్, సంజీవ్, నాగరాజు, పి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. దౌల్తాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహనికి బిజెపి మండల అధ్యక్షులు నాగప్రభు ఆధ్యర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యాక్రమంలో బిజెపి నాయకులు బిట్ల మహేష్, నవీన్, శంకర్, మల్లేశం, నాగరాజు, మురళీ, మాణిక్యం, తోట రాజు, సతీష్, కె.రవి తదితరులు పాల్గొన్నారు. గుండ్లమాచునూర్‌లో ఆల్ ఇండియా సమతాదల్ ఆధ్యర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యాక్రమంలో ఎస్.నర్సింగ్‌రాజ్, నాయకులు వెంకటేశం, ముత్యాలు, శ్రీనివాస్, రాములు, విజయ్, లింగరాజు, సుభాష్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు. మంగాపూర్‌లో ఎమ్మార్పీఎస్ మాజీ కో కన్వీనర్ నవీన్‌కుమార్ ఆధర్యర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యాక్రమంలో ఎమ్మార్పీస్ నాయకులు ఎం.బుచ్చేంద్ర, కె.శివరామ కృష్ణ, వి.కృష్ణ, సాయికుమార్, కె.నర్సింలు, పి.విరేశం, మంగాపూర్ సర్పంచ్ యాదయ్య, విష్ణు,ప్రభు తదితరులు పాల్గొన్నారు. ముచ్చర్ల గ్రామంలో ఎంపిటిసి మీనమ్‌పల్లి కిషన్‌రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వీనంపల్లి సుధాకర్, తాల్క సుధాకర్, శ్రీశైలం, ఆగమయ్య, యాదయ్య, ప్రవీణ్, చందు, తరుణ్, ఏల్లా దాస్, శాంతికుమార్,ఆజయ్ తదితరులు పాల్గొన్నారు.

**నారాయణ్‌ఖేడ్‌లో...**

**నారాయణఖేడ్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఎమ్మెల్యే తనయుడు, టిఆర్ఎస్ నేత రోషన్ రెడ్డి అన్నారు.మంగళవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నారాయణఖేడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులరిపించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రుబీనాబేగం నజీబ్, జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, కల్హేర్ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కౌన్సిలర్లు నర్సింలు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు లాయక్, గోపాల్, తెరాస నాయకులు కొమ్ము శేఖర్, తుకారాం తదితరులు ఉన్నారు.

**సిర్గాపూర్‌లో...**

**సిర్గాపూర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ దేశానికి ఎంతో సేవచేశారని సిర్గాపూర్ మండల జడ్పీటీసీ సభ్యులు రాఘవరెడ్డి, గ్రామ సర్పంచ్ సంజీవరెడ్డిలు అన్నారు. మంగళవారం కడ్పల్‌లో సిర్గాపూర్‌లో మండల నాయకులు మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులరిపించారు. సిర్గాపూర్‌లో డాక్టరు బాబాసాహేబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయా సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులరిపించారు.కార్యక్రమంలో సిర్గాపూర్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, సిర్గాపూర్ మండల యువజన సంఘం అధ్యక్షులు బాబు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు రవి, మైనార్టీ నాయకులు యాసిన్, అబ్బు, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

**న్యాల్‌కల్ మండలంలో...**

**న్యాల్‌కల్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని యువకులు, యువజన సంఘాల సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని హద్నూర్, గుంజోటి, గంగ్వార్, మెటల్ కుంట, మామిడ్గి, రేజింతల్, ఇబ్రహింపూర్, ముర్తుజాపూర్, చాల్కి తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. హద్నూర్ కార్యక్రమంలో నాయకులు మంగలి మహేశ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గౌని అశోక్, ఉపాధ్యక్షులు బండి నింగప్ప, సలహాదారులు గౌని నర్సింలు, చిల్క మల్లప్ప, బాధ్యులు బండి రాజ్‌కుమార్, పంతటి తుకారాం, గౌని శ్రీకాంత్, బ్యాగరి వీరేశం, తర్లపల్లి నాగేష్, బ్యాగరి హన్మంతు, చిల్క ప్రసాద్, బ్యాగరి అశోక్, బండి గణపతి, గౌని నర్సింలు, గౌని సూర్యకాంత్, గపాల్, ప్రశాంత్, చిల్క ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.



సిర్గాపూర్‌లో వర్ధంతి వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

**దోవూరులో...**

**మనూర్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మా బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని మండలంలోని దోవూర్ గ్రామంలో మంగళవారం జరుపుకున్నారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రమానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇట్టే నర్సమ్మ జనార్ధన్‌రెడ్డి, అంబేద్కర్‌యువజన సంఘం గ్రామ కమిటి బాధ్యులు, పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**చౌటకూరులో...**

**సంగారెడ్డి, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో మంగళవారం అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరమణి, ఉప సర్పంచ్ నాగయ్య, తహసీల్దార్ కిష్టయ్య, ఆర్ఐ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి సందీప్‌గౌడ్, వార్డు సభ్యులు కైసర్, బి.మల్లయ్య, బి.ఆదము, బి.దేవయ్య, వి.రమేష్, జి.కరుణాకర్, డి.అశోక్, డి.ప్రేమ్‌కుమార్, జి.ప్రశాంత్, జి. రాజలింగం, బి.చక్రపాణి, బి.గంగారాం, జి.సురేష్ పాల్గొన్నారు.

**మోర్గి పాఠశాలలో...**

**నాగల్‌గిద్ద, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మండలంలోని మోర్గి మోడల్ పాఠశాలలో మంగళవారం బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని జరుపుకున్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ భారత దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘ సేవకులు నివాళులర్పించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, టిపిసిసి సభ్యులు ఏర్పుల నరోత్తం, సామాజిక ఉద్యమ కారులు ఢిల్లీ వసంత్‌లు వేరు వేరుగా జాతీయ రహదారిపైగల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యేతో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ మోహియోద్దిన్, మంకాల్ సుభాష్, మిథున్ రాజ్, ఇజ్రాయిల్ బాబి, మోతిరాం, జహంగీర్, మొగులయ్య, రాంచందర్, బండిమోహన్, శివప్ప, లక్ష్మీకాంత్, రాకేశ్, టిపిసిసి సభ్యులు వై నరోత్తం వెంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి నాగిశెట్టి, మండల కో-ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, సర్పంచ్ అంబునాయక్, నాయకుఉలు యండి యుసూఫ్, షరీఫ్, మీన్, భూమ్‌రెడ్డి, విఠల్, ప్రకాశ్, నాగేశ్, సమ్మప్ప, చెంగల్ జైపాల్, శెట్టి సునీల్, ఢిల్లీ వసంత్ వెంట డిక్కి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి యల్ జనార్ధన్, ముదుగొండ్ల శ్రీనివాస్, అరవింద్, సుభాష్, వేణు, చందు, గడ్డం సుశాంత్, భూమన్ స్టీవెన్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

**ఝరాసంగంలో...**

**ఝరాసంగం, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అంబేద్కర్ భారత దేశానికి అందించిన సేవలను వక్తలు కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో అంబేద్కర్ సంఘాలు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు పూలమాల వేస్తున్న కౌన్సిలర్ రాజేందర్‌రెడ్డి



నారాయణఖేడ్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

## వంట గది నిర్మాణానికి స్థల పరిశీలన

**పాపన్నపేట, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో వంట గది నిర్మాణానికి మంగళవారం గ్రామ సర్పంచ్ స్థలాన్ని పరిశీలించారు. ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మించే కిచన్ షెడ్, మూత్రశాలలు, ప్రహారిగోడ నిర్మాణాలకు స్థలాలను అధికారులతో కలిసి సర్పంచ్ పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిసింగ్, పంచాయితీ రాజ్ ఎఇ గోపాల్ తదితరులు ఉన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**మర్కుక్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):** మండలకేంద్రానికి చెందిన మొర్సు సౌమ్యకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి రూ. 27వేల చెక్కును మంగళవారం స్థానిక సర్పంచ్ భాస్కర్ బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు సహకారంతో ఎంతో మంది పేదవారికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, వార్డు సభ్యులు కిషోర్, జీవన్‌రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కందిలో ఆయూష్ గ్రామ్

**కంది, డిసెంబరు 6, ప్రభాతవార:** ఈ నెల 7వ తారీఖున మండల కేంద్రమైన కందిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 10వ విడత ఆయూష్ గ్రామ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు క్యాంప్ ఇంచార్జి డాక్టర్ శ్యాంసుందర్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో అవస్థలు పడుతున్న వారికి హోమియో వైద్య విధానం ద్వార చికిత్సలు అందచేయనున్నామన్నారు. హైద్రాబాద్‌కు చెందిన జెఎస్‌పిఎస్ ప్రభుత్వం హోమియోవైద్య కళాశాల వైద్య బృంధం, వైద్య విద్యార్థులు శిబిరంలో రోగులకు సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఆయూస్ గ్రామ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్యాంప్ ఇంచార్జి డాక్టర్ శ్యాంసుందర్ ప్రసాద్, డాక్టర్ నర్మదా షిండేలు వినతి చేశారు.

## మునిగడప గ్రామానికి నూతన మత్స్య సొసైటీని ఏర్పాటు చేయాలి

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని మునిగడప గ్రామానికి నూతన మత్స్య సొసైటీని ఏర్పాటు చేయాలని గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బాలయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీ పరిధిలో గతంలో మూడు గ్రామాలు ఉమ్మడిగా ఉండడంతో ఉమ్మడి మత్స్య సొసైటీ ఉండేదని, ప్రస్తుతం మాందాపూర్, బిజివెంకటాపూర్ గ్రామాలు ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు అయ్యాయని తెలిపారు. తమ గ్రామంలోని చెరువులో తమకు సమాచారం లేకుండా చేప పిల్లలను వదులుతున్నారని, తమకు అన్యాయం చేయకుండా తమ గ్రామంలో ఉన్న చెరువుకు తమకు అధికారం కల్పిస్తూ నూతన సొసైటీని ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. తమ గ్రామానికి గతంలో ఉమ్మడి మత్స్య సొసైటీ ఉండేదని అలా కాకుండా ప్రస్తుతం మూడు గ్రామాలను తొలగిస్తూ తమ గ్రామానికి నూతన సొసైటీ ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ బాల్‌లక్ష్మిఅయిలయ్య, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుక్కల లావణ్యమల్లేశం, ముదిరాజ్ సంఘం నాయకులు నర్ర బిక్షపతి, భాను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## టిఆర్ఎస్ ప్రభుత్వంలో తీరనున్న భూ సమస్యలు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**గుమ్మడిదల, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని మంగళవారం స్థానిక భూసమస్యలపై గ్రామపంచాయతీ ఆవరణంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హాజరై రెవెన్యూ సదస్సు ప్రారంభించి రైతులకు సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణి ద్వారా రైతులకు ఉన్న చిరకాల భూమి సమస్యను పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. తాహసిల్దార్ సుజాత మాట్లాడుతూ గుమ్మడిదల మండలంలోని ఏ గ్రామలోనైనా ప్రభుత్వ భూమిని అన్యక్రాంతంగా కబ్జా చేసినట్టు తెలితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అలాగే ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని అన్నారు. గుమ్మడిదల గ్రామంలో సర్వేనెంబర్ 109 పై వివరణ ఇస్తూ ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన భూమివారి పట్టాలలో వారే స్వాధీనంలో ఉండాలని ఎవరైనా అన్యాక్రాంతంగా అమ్మినట్లుయితేపై అధికారుల ఆదేశం ప్రకారం ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకుంటుందని ఎవరైతే సర్టిఫికెట్ దారులు భూమి స్వాధీనంలో ఉన్నారో వారికి పట్టా పాస్ బుక్కులు కేటాయించడం జరుగుతుందని సర్టిఫికెట్ దారులు కాకుండా వేరే వారు స్వాధీనంలో ఉంటే ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. భూమిపై ఎలాంటి ధ్రువపత్రం ఉన్నా తీసుకువచ్చి భూ సమస్య పరిష్కారం చేసుకొని పట్టా పాస్ బుక్కులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్ గౌడ్, సర్పంచ్ నరసింహారెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో చంద్రశేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నరేందర్‌రెడ్డి, వార్డ్ మెంబర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ కల్యాణం

**మర్కుక్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ లక్ష్మిరాములుగౌడ్, గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయంలో గత మూడు రోజులుగా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మంగళవారం ఎల్లమ్మ కల్యాణాన్ని డప్పుచప్పుళ్ళ మధ్య బైండ్ల పంబాల, ఒగ్గు కళాకారుల మంత్రోశ్చరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం ఓడిబియ్యం పోసి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం గౌడ సంఘం మహిళలు సామూహికంగా బోనాలను డప్పుచప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా తీసుకెళ్ళి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు, ఎంపిటిసి నరేందర్, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

### -కుటుంబాన్ని ఆదుకోవాలని యాజమాన్యానికి సూచన

**సంగారెడ్డి, డిసెంబరు 6, ప్రభాతవార్త:** చౌటకూరులోని పరిశ్రమలో మంగళవారం ప్రమాదావశాస్తు మృతి చెందిన కాంట్రాక్టు కార్మికులు తుల్జా రామ్ గౌడ్ కుటుంబాన్ని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పరామర్శించారు. పరిశ్రమలో కార్మికుడు మృతి చెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుని కుటుంబానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబాన్ని ఆదుకునేలా చూస్తామని ఎమ్మెల్యే హామి చేశారు. అక్కడి నుంచి కర్మాగారినికి చేరుకుని యాజమాన్యంతో పలు విషయాలను అడగితెలుసుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు పర్మనెంట్ ఉద్యోగం కల్పించాలని, ప్రస్తుతం ఆర్థికంగా ఆదుకోవాలని సూచించారు. కార్మిక కుటుంబాన్ని ఆదుకునేందుకు యాజమాన్యం ముందుకురాకుంటే కర్మాగారం ముందు శవంతో ధర్నా చేస్తారని హెచ్చరించారు.

## ప్రమాదవశాత్తు కాంట్రాక్ట్ కార్మికుడి మృతి

**పుల్కల్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** కర్మాగారంలో ప్రమాద నివారణ చర్యలకై సౌకర్యాలు ఏర్పాటుచేయక పోవడంతో ఓ నిండు ప్రాణం గాల్లో కలిసి పోయింది.ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... కార్మికుల కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా పుల్కల్ పోలీసు ఠాణా పరిధిలోని చౌటకూరు సమీపంలోని లిక్కర్ పరిశ్రమలో కార్మికుడు తుల్జారామ్‌గౌడ్(22) రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు. కర్మాగారంలో సెఫ్టీ సౌకర్యాలు లేకపోవడంతో ప్రమాదవశాత్తు బాయిలర్‌పై నుంచి పడి మృతి చెందాడు. నిలిచిపోయిన బియ్యం తరలించే యంత్రాన్ని సరిచేసేందుకు వెళ్లిన తుల్జారామ్‌గౌడ్ అక్కడే ఇరుక్కుపోయి గంట పాటు అరుపులు, కేకలు వేసినా ప్రయోజనం లేకపోయింది. బియ్యంలో కూరుకుపోయిన తుల్జారామ్ గౌడ్ చేతులు పైకి లేపి ఉండటంతో రెండు గంటల తరువాత కార్మికులు గుర్తించి మృతదేహాన్ని బయటలకు తీశారు. గతంలో కార్మికుడు సత్యగౌడ్ మృతి చెందినట్లు కార్మికులు గుర్తు చేస్తున్నారు. సేఫ్టీ లేని కారణంతో మృతి చెందుతున్నారని పలువురు కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టు కార్మికులతో యాజమాన్యం బలవంతంగా రౌండ్ ద క్లాక్‌గా పనులు చేయిస్తున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదాల విషయమై సంబంధిత అధికారులకు, పరిశ్రమ యాజమాన్యానికి పలుసార్లు వివరించినా పట్టించుకున్న దాఖలాలు లేవని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



కార్మికుడి మృతితో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు